


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 01 | మార్చి | 2026 | పేజీలు: 08


# ఎట్టకేలకు అందిన ఇళ్లు

**స్వంతింటి కలకు సాకారం**

**ఆనందంలో లబ్ధిదారులు**

**డబుల్ బెడ్ రూమ్‌లు లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**తొలి విడతలో 1200 ఇండ్ల పట్టాలు**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** ఎట్టకేలకు పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ల కల సాకారమైంది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన లబ్ధిదారుల చేతికి అందాయి. షాద్ నగర్ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో శనివారం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. మార్చి మొదటి వారంలో పట్టాలు ..మిగతా 2లో

# కొలువుల కొట్లాట

**రోడ్డెక్కిన గులాబీ సైన్యం**



**కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి**

**లాతూర్ తరహాలో 70 శాతం స్థానిక రిజర్వేషన్ కల్పించాలి**

**మహాధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు**



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. కొలువుల కోసం కొట్లాట పేరిట హన్మకొండ జిల్లా కాజీపేట చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం దేవాదాయ శాఖకు చెందిన 150 ఎకరాల భూములను హైకోర్టు నుంచి ప్రత్యేక అనుమతులు తీసుకొని మరీ కోచ్ ఫ్యాక్టరీ కోసం ఇచ్చింది అని గుర్తు చేశారు. భూములు ఇచ్చిన నిర్వాసితులకు, స్థానికులకు లాతూర్ ..మిగతా 2లో

# చక్కటి ప్రతిభతోనే ఉన్నత శిఖరం

**విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మందమర్రి రూరల్, అక్షిత న్యూస్:** విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, విద్యా బోధన తీరు, పరిసరాల పరిశుభ్రత, పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో ..మిగతా 2లో

# పల్లెల్లో వైద్య సేవలు

**పేదలకు ఆసరాగా నిలవాలి**

**కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** కాబోయే వైద్యులు పట్టణ ప్రాంతంతో పాటు, గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న వైద్య కళాశాల వార్షికోత్సవ ముగింపు కార్యక్రమానికి ..మిగతా 2లో




# యువశక్తితోనే దేశ ప్రగతి

**కొత్త ఆలోచనలు కొంగొత్త ఆవిష్కరణలు**

**మేయర్ కోలగాని శ్రీనివాస్**

5

## కొలువుల కొట్లాట



**మొదటి పేజీ తరువాయి...**
తరహాలో 70 శాతం రిజర్వేషన్ కల్పించాలి. కాజీపేటలో స్థానికుల ఉద్యోగాల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే అని ఈ అంశంపై రాజ్యసభలోనూ బీజేపీ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, నిరుద్యోగులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి ఆత్మగౌరవం ఇళ్లు

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మాడుగులపల్లి మండలం గంద్రవానిగూడెం గ్రామంలో నూతన నిర్మించిన పలు ఇందిరమ్మ ఇళ్లను మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ శనివారం ప్రారంభించారు. లబ్ధి దారుల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టం ఏర్పాటైన పదేళ్ళ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పేదల సొంత ఇంటి కల ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నెరవేరుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కార్యదర్శి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెల్లో వైద్య సేవలు



**మొదటి పేజీ తరువాయి...**
ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణ ప్రాంతంలో ప్రజలకు 75 శాతం నాణ్యమైన వైద్య సంరక్షణ సేవలు అందుబాటులో ఉన్నాయని, అయితే ఈ శాతం గ్రామీణ ప్రాంతంలో కేవలం 35% మాత్రమే ఉన్నాయన్నారు. ప్రభుత్వపరంగా ఆరోగ్య సదుపాయాలతో పాటు, ప్రాథమిక వైద్యరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాల ద్వారా వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ, ఇంకా 65% మంది గ్రామీణ ప్రాంతంలో ప్రజలు సరైన వైద్యశాలు పొందలేకపోతున్నారని, అందువల్ల వైద్యులందరూ గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడంపై దృష్టి సాధించాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ అంతంలేని చదువని, భవిష్యత్తులో పీజీ, స్పెషలైజేషన్ కి ఇది ఉపయోగపడుతుందని, అంతేకాక ఎంచుకున్న సబ్జెక్టులో నిష్ణాతులు కావాల్సిన అవసరం ఉందని, అందుకు వైద్య విద్యార్థులు భవిష్యత్తులో మంచి సబ్జెక్టులు ఎంచుకొని విజయం సాధించాలని ఆశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన జిమ్ ను ప్రారంభించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

# ఎట్టకేలకు అందిన ఇళ్లు



**మొదటి పేజీ తరువాయి...**
అందజేస్తామని, లబ్ధిదారులను గృహప్రవేశం చేయిస్తానని మీడియా ముందు మాట ఇచ్చిన ఎమ్మెల్యే మార్చి నెల ప్రారంభానికి ఒకరోజు ముందే ఇళ్ల పట్టాలను లాంఛనంగా అందజేశారు. తొలివిడతగా లబ్ధిదారులకు 1,200 ఇళ్లను అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. పట్టణంలోని 28 వార్డుల నుంచి లబ్ధిదారులను ఎంపిక చేశారు. అన్ని వార్డులలో ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా కొంతమందికి లాంఛనంగా ఇళ్ల పట్టాలు ఇప్పించారు. మున్సిపాలిటీ చైర్మన్ అగ్గనూరు బస్వం, వైస్ చైర్మన్ అందే మోహన్, ఆర్డీవో సరిత, తహసిల్దార్ నాగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డిలతో పాటు అన్ని వార్డులకు చెందిన కౌన్సిలర్ల సమక్షంలో ఈ ఇళ్ల పట్టాలను అందించారు. ఇళ్లలో అన్ని సదుపాయాలు కల్పించామని, ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులు గృహప్రవేశం చేయవచ్చని వెల్లడించారు. ఎక్కడ మంజూరైన వెళ్లాలని, ఒకవేళ అర్హులు ఎవరికైనా ఇల్లు రాకపోతే వారికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పెద్ద ఎత్తున లబ్ధిదారులు ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. కౌన్సిలర్లు, నడికూడ శ్రావణి, వోగ్గు జయలక్ష్మి, కొప్పునూరు ప్రవీణ్, పెంటయ్య, రాజు నాయక్, స్థానిక నాయకులు అగనూరు విశ్వం, చెంది తిరుపతిరెడ్డి, సుజీవన్, దంగు శ్రీనివాస్, అగ్గనూరు నందు, ఇబ్రాహీం, జమాల్పూర్ చందు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**సదుపాయాల కోసమే జాప్యం**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు గత ప్రభుత్వ హయాంలోనే పూర్తయినప్పటికీ అక్కడ పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించే



ఉద్దేశంతోనే లబ్ధిదారులకు ఇళ్లను అందించే విషయంలో జాప్యం జరిగిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అప్పటికప్పుడు ఇల్లు అందజేయకపోవడం, మా ప్రభుత్వ హయాంలో కూడా సదుపాయాలకు నిధులు సేకరించే క్రమంలో జాప్యం జరగడం వల్ల ఇళ్ల తలుపులు ఊడిపోయి, కిటికీల అద్దాలు పగిలిపోయి ఇబ్బందులు ఏర్పడ్డాయి అన్నారు. అదేవిధంగా అక్కడ కాలువలు, విద్యుత్ ఏర్పాటు, తాగునీటి సదుపాయం వంటివి కూడా కల్పించవలసిన అవసరం ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ఎనిమిది కోట్ల నిధులతో వాటన్నింటిని పూర్తి చేయడం జరిగిందని స్పష్టం చేశారు. కౌన్సిలర్లు పార్టీలకు అతీతంగా దగ్గర ఉండి లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. అక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువెళ్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గృహాలు అందించే విషయంలో పారదర్శకంగా ముందుకు వెళ్లామని స్పష్టం చేశారు. ప్రస్తుతం 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇంకా అర్హులకు ఇవ్వాల్సి ఉందని, ఇందిరమ్మ ఇల్లు అందని వారికి వాటిని అందించే ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

# చక్కటి ప్రతిభతోనే ఉన్నత శిఖరం

**మొదటి పేజీ తరువాయి...**
పౌష్టిక ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా ప్రభుత్వం మెనూ ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, విద్యారంగ అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు అందించే భోజనం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నిత్యావసరహోరుకులను వినియోగించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షల సమీపిస్తున్నందున విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని, సులభంగా జీర్ణమయ్యే ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులు తయారుచేసిన మట్టి ఆకృతులను పరిశీలించారు. అనంతరం



మండలంలోని దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎంపికైన లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఇంటి నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

## రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** ఆహార భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

శనివారం రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్, హయత్ నగర్ మండలంలో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా చౌక ధర దుకాణాలను, అంగన్వాడి కేంద్రాన్ని, విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ హాస్టల్, స్కూల్, వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ ను కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, భారతి, జ్యోతిలతో కలిసి రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు.

ఈ సందర్భంగా చైర్మన్ జాతీయ ఆహార భద్రతా చట్టం - 2013 అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, అంగన్వాడీలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రణాళిక బద్ధంగా మెనూ ను రూపొందించిందని, దానికి అనుగుణంగా మధ్యాహ్న భోజనం



అందించాలన్నారు. ఆహార భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులందరికీ చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. లబ్ధిదారులకు చట్టబద్ధమైన హక్కులు అమలు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, బరువు తక్కువ ఉన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలకు కోడిగుడ్లు, పోషకాహారం కచ్చితంగా అందించాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల రిజిస్టర్లు, కేటాయింపు ఉత్తర్వులు, ఈ-పోస్ లావాదేవీలను పరిశీలించారు. లబ్దిదారులకు బియ్యం సకాలంలో అందుతున్నాయా, అక్రమాలు జరుగుతున్నాయా అనే అంశాలపై వివరాలు తీసుకున్నారు. ఐసిడిఎస్, పీఎం పోషణ పథకాల అమలు, పోషకాహార సరఫరా నాణ్యత, ప్రసూతి ప్రయోజన పథకం అమలు, ఎన్ఎఫ్ఎస్ఏ కింద అర్హ కుటుంబాల గుర్తింపు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పనితీరు, సామాజి క తనిఖీలు, విజిలెన్స్ కమిటీల పనితీరు, గోదాముల పరిస్థితి, నాణ్యత సంరక్షణ చర్యలపై చర్చించారు. నాణ్యమైన ఆహార ధాన్యాలు పార దర్శకంగా, సకాలంలో లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ప్రజల, విద్యార్థుల సమస్యలను తెలిపేందుకు పాఠశాల, చౌక ధర దుకాణాల ఆవరణలో అధికారుల ఫోన్ నెంబర్లతో కూడిన ఫిర్యాదు పట్టికను అమర్చాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీలలో పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని అందించాలని చైర్మన్ సూచించారు. ఎప్పటికప్పుడు రేషన్ నిల్వలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అదేవిధంగా సరుకులపై గడువు తేదీని పరిశీలించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.

ఈ కమిషన్ చైర్మన్ పర్యటనలో ఆర్డీఓలు అనంత్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, డిఇఓ సుసిందర్ రావు, డీఎంహెచ్ఓ లలితా దేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత, జిల్లా మేనేజర్ హరీష్, సంక్షేమ శాఖ అధికారులు రామరావు, రామేశ్వరి దేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాధ్యతగా చదువుకొని విజయాలు సాధించాలి

## త్యాగదనుల స్ఫూర్తితో లక్ష్యం వైపు బాటలు వేసుకోవాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న స్ఫూర్తి కార్యక్రమం ప్రకారము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్( బాలికల) నర్సంపేటలో శనివారం సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభించి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు భావి భారత పౌరులని కొన్ని మెళు కువలు ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యలపై అవగాహన ఆరోగ్యము పౌష్టికాహారము అలవర్చుకున్నట్లయితే మంచి పౌరులుగా తయారవుతారని తెలిపినారు.

డిప్యూటీ మాస్ మీడియా అధికారీ అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు వారి పరీక్షల పైన ,వ్యక్తిగత సమస్యల పైన, సంక్షిప్తమైన ఆలోచనతో, ఆరోగ్యము పౌష్టిక ఆహారంపై అవగాహన కలిగి పాటించాలని సూచించినారు. సమయస్ఫూర్తితో, విశ్లేషించకుండా సంఘర్షణకు లోనవుతున్నారు. అట్టి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల , ఉపాధ్యాయుల, సలహాలు తీసుకుని ఎవరికైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే 14416 నెంబర్ను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని కోరినారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపాల, ఉపాధ్యాయులు , సిసి నాగరాజు , విద్యార్థులు పాల్గొన్నారు.

# శిక్షణతోనే ఉపాధి

## ప్రశాంతంగా నైపుణ్య శిక్షణ ఫైనల్ పరీక్షలు

## గుండా మనోహర్



**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్ :** మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన మహిళా అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్న కంప్యూటర్, మగ్గం వర్క్, బ్యూటీషన్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు సంబంధించిన ఫైనల్ పరీక్షలు మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రంలో ప్రశాంతంగా ముగిశాయి. ఈ పరీక్షను సెట్విన్ సంస్థ నిర్వహిస్తుందని మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తెలిపారు . ఈ పరీక్షను మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ , ఇంచార్జీ నిజలింగప్ప మరియు సెట్విన్ ఇంచార్జీ విజయ్ కుమార్ సమర్థంగా పర్యవేక్షించారు. ఫైనల్ పరీక్షలు పారదర్శకంగా, ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. మహిళలు సాధించిన నైపుణ్యాలు వారికి స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని, ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు బాటలు వేస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు.

# రైతు భరోసా అందెదెన్నడు?

## సిపిఎం జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్



**వేములపల్లి, అక్షిత న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో రైతులు రవి సీజన్ వరి ధాన్యం పండించుకోవటానికి పంట వేసుకోవడం జరిగింది దానికి ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద ఎకరానికి 6వేల రూపాయలు ఇస్తాము అని చెప్పి ఇంతవరకు ఇవ్వనటువంటి పరిస్థితి పెట్టుబడి సాయం అనేది రైతులు నారు పోసుకుని నాట్లు పెట్టే వరకు ఇవ్వాలి కానీ రైతులు పెట్టిన పొలాలు ఇంకొక 30 రోజులైతే కోతకొచ్చే పరిస్థితి కానీ ప్రభుత్వం రైతుల పక్షాన కాకుండా కార్పొరేట్ వ్యక్తులకు కొమ్ముగాస్తున్నటువంటి పరిస్థితి ఇప్పటికైనా రైతు భరోసా నిధులు వెంటనే మంజూరు చేయాలి. లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తాము కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కోడిరెక్క వెంకన్న వీరయ్య వెంకటేశ్వర్లు సుజాత లక్ష్మమ్మ పున్నయ్య తదితరులు ఉన్నారు.

# ప్రధాన మంత్రికి పాలాభిషేకం



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించినందుగాను భారత ప్రధాని నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీమండల అధ్యక్షులు గజరాజు కాశీనాద్,ప్రధాన కార్యదర్శి నాతి బిక్షపతి గౌడ్,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ,ఆత్మకు ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, బీజేవైఎం మండల ప్రెసిడెంట్ పైల్ల ప్రశాంత్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మేడి సాగర్,ఆత్మకూర్ భూత్ అధ్యక్షులు లోడి వెంకన్నగౌడ్, పరకాల రాంబాబుగౌడ్,బబ్బురి వీరస్వామిగౌడ్,కోరే లక్ష్మణ్,బబ్బూరి లింగం గౌడ్,బోడ స్వామి,బండారు సాయి ఎలిమినేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## తరగతి గదిలోనే భావి భారత శాస్త్రవేత్తలకు పునాదులు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** తరగతి గదులలోనే భావి భారత శాస్త్రవేత్తలకు పునాదులు వేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రహత్ ఖానమ్ అన్నారు. మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రహత్ ఖానమ్, గ్రామ సర్పంచ్ గరిక సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో నిండుకున్న నేటి విజ్ఞానానికి భారతీయ విజ్ఞానమే మూలాధారం అని కొనియాడారు. నేటి విద్యార్థులే రేపటి తరానికి విజ్ఞానవేత్తలు అని, విద్యార్థులు సృజనాత్మకతను శాస్త్ర విజ్ఞానం పట్ల ఆసక్తి ని పెంపొందించుకోవాలని వారు సూచించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన వివిధ అంశాలకు సంబంధించిన ప్రయోగాలను తిలకించి వాటిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోటే రమేష్, పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి, డైరెక్టర్ జెల్ల వెంకటేష్, సైన్స్ ఉపాధ్యాయులు మురళి, మల్లేష్, శ్రావణి, ఎస్ ఉమారాణి, ఏ. మమత, శ్వేత, ఉపాధ్యాయులు రషీద్, ఆలీం, బి. ఉమారాణి, మహాలక్ష్మి, కె లావణ్య, పునందాస్, కల్పన, వినోద, మాధవి, విజయలక్ష్మి, సంధ్య కరుణ, శైలజ, అనూష, ఫరియా, టి. లావణ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు

# సామాజిక ఐక్యతకు ప్రతీక

### నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్‌లకు గణేష్ ఉత్సవ సమితి ఘన సన్మానం

### విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడి అభినందనలు



**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** పాలమూరు పట్టణంలో ఆధ్యాత్మిక, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన గణేష్ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పాలమూరు కార్పొరేషన్ మేయర్ గుమ్మల్ మమత ముదిరాజ్, డిప్యూటీ మేయర్ మరేపల్లి సురేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, పట్టణ ప్రముఖుల సమక్షంలో వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మేయర్ గుమ్మల్ మమత ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో ఈ బాధ్యతలు స్వీకరించిన తాను పట్టణ సమగ్ర అభివృద్ధి, పారదర్శక పరిపాలన, మౌలిక వసతుల మెరుగుదల, శుభ్రత, పచ్చదనం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. గణేష్ ఉత్సవ సమితి వంటి సాంస్కృతిక సంస్థలు సమాజంలో ఐక్యత, సేవా భావం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అభినందించారు. డిప్యూటీ మేయర్ మరేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, పాలమూరు పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, యువత, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తమపై చూపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ (విహెచ్‌పీ) జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ధర్మం, సంస్కృతి, సమాజ శ్రేయస్సును కాపాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. పాలమూరు పట్టణంలో హిందూ సమాజ ఐక్యత, సాంస్కృతిక విలువల పరిరక్షణ, సేవా కార్యక్రమాల నిర్వహణలో గణేష్ ఉత్సవ సమితి ఎప్పటికీ ముందుండాలని అన్నారు. నూతన మేయర్, డిప్యూటీ మేయర్‌లకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, పట్టణాభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు మద్ది యాదిరెడ్డి, కార్యదర్శి బాలయ్య, మనోహర్ రెడ్డి, గోపాల్ యాదవ్, రాములు, అంజయ్య, మోహన్ యాదవ్, వసంతపు వెంకటేష్, లక్ష్మణ్, నాగరాజు, రెబ్బ విగ్నేష్, నల్లమద్ది సురేందర్ రెడ్డి, జనార్దన్, మాల్యాద్రి రెడ్డి, బీచని శ్రీధర్, బుచ్చా రెడ్డి, నరేందర్, నలిగేసి లక్ష్మీనారాయణ, సానేమ్ నిరంజన్, శ్రీశైలం, దయనంద్,

మఠం మయుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు. వారు మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. పాలమూరు పట్టణ అభివృద్ధికి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని, సమాజ శ్రేయస్సు కోసం కలిసి పనిచేయాలని కార్యక్రమంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచి, పాల్గొన్న వారిలో ఉత్సాహాన్ని నింపింది.

## స్వచ్ఛమైన తాగునీరు అందించడం బాలవికాస ప్రధాన లక్ష్యం

### ఎమ్మెల్యేలు నాయిని, కేఆర్ నాగరాజు




**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** బాలవికాస తాగు నీటి శుద్ధీకరణ పథక కమిటీల మహాసభ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కే.ఆర్ నాగరాజు హాజరై ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న" అని మదర్ తెరిసా పేర్కొన్నట్లు, గ్రామాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు బాలవికాస చేపడుతున్న సేవలు అభినందనీయమనీ అన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాలవికాస ఆధ్వర్యంలో దేశంలోని పలు రాష్ట్రాల్లో వివిధ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా చెరువుల పూడికతీత, రైతులకు గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడం వంటి కార్యక్రమాలు సమాజ అభ్యున్నతికి దోహదపడుతున్నాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో బాల వికాస శౌరెడ్డి, జల వికాస చైర్మన్ బుర్తు కుమార్ రెడ్డి, బాల వికాస సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### హరిత హారం విజయ వంతానికి నర్సరీలే కీలకం....

### చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు...



**కోదాడ అక్షిత ప్రతినిధి:** హరిత కోదాడ నర్సరీలతో నే సాధ్యం అవుతుందని, అధికారులు , సిబ్బంది నర్సరీల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనీ కోదాడ తాజా మునిసిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. శని వారం కోదాడ పట్టణం లోని ఉత్తమ్ పద్మావతి నగర్ లో నర్సరీ, వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాన్నీ ఆమె పరిశీలించి మాట్లాడారు. నర్సరీ లో పెంచుతున్న మొక్కల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న వేసవి తీవ్రత కు మొక్కలు ఎండి పోకుండా నిత్యం నీరు పోస్తూ వాటిని సంరక్షించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ మొక్కల తోనే సాధ్యం అవుతుందన్నారు. ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కు వేల కోట్ల రూపాయలు వ్యయం ఖర్చు చేస్తుందని ఆ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాన్నీ పరిశీలించి , అధికారులు ఈ కేంద్రాన్ని వినియోగం లోకి తేవాలన్నారు. పచ్చదనం, పరి శుభ్రత కు మునిసిపల్ పాలక వర్గం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఈఈ భవాని, సీనియర్ నాయకులు కొల్లు క్షత్రయ్య, నెమ్మాది దేవమని ఉన్నారు.

## నర్సంపేటలో ప్లాస్టిక్ ముప్పు..

### ప్రజారోగ్యం గాలికి

### నిబంధనల ఉల్లంఘనపై స్వచ్ఛంద సంస్థల ఆందోళన

### మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం



**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించినప్పటికీ నర్సంపేట పట్టణంలో ఆ నిబంధనల అమలు ఎక్కడా కనిపించడం లేదు. పట్టణంలోని ఫంక్షన్ హాల్స్, హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లలో నిషేధిత ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు, కవర్ల వాడకం విచ్చలవిడిగా సాగుతోంది. ఈ రకమైన ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రజలు క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధుల బారిన పడుతున్నారని డివిజన్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వారు మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అతి పలుచటి ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లలో వేడి ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ప్రమాదకర రసాయనాలు శరీరంలోకి చేరి ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్నాయని ప్రతినిధులు వివరించారు. మున్సిపల్ యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకొని హోటల్ యజమానులు, టెంట్ హౌస్ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేయాలని, ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ.. త్వరలోనే ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, ప్రతిభ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, సభ్యులు వెంకటస్వామి, తంగెళ్ల రవికాంత్ పాల్గొన్నారు.

# యువశక్తితోనే దేశ ప్రగతి

**కొత్త ఆలోచనలు ఆవిష్కరణలతో ముందుకు**

**మేయర్ కోలగాని శ్రీనివాస్**




**కరీంనగర్, అక్షిత బ్యూరో :** ఆర్థికంగా, సామాజికంగా, సాంకేతికంగా ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టడమే ప్రధాని నరేంద్రమోదీ లక్ష్యమని, యువత భాగస్వామ్యంతోనే దేశ ప్రగతి ఆధారపడి ఉందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన వికసిత భారత్ 2047 కార్యక్రమ నేపథ్యంలో శనివారం కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామకృష్ణ ఆద్వర్యంలో వికసిత్ భారత్ అంశం ప్రసంగంపై రాష్ట్ర, జాతీయ స్థాయి ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నగర ప్రథమ పౌరులు కొలగాని శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలోని వివిధ కళాశాలల నుండి దాదాపు 200 పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వికసిత్ భారత్ కార్యక్రమంలో దేశ ఆర్థిక, సామాజిక, సాంకేతిక తదితర అంశాలపై విద్యార్థులు ప్రసంగించడం జరిగింది. బారత దేశానికి 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో నరేంద్ర మోడీ దేశాన్ని అన్ని రంగాల్లో




అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టాలనే గొప్ప సంకల్పంతో వికసిత్ భారత్ 2047 కార్యక్రమంను ప్రవేశ పెట్టారు. ఇందులో భాగంగానే సంబంధిత అంశాల పై యువత ప్రసంగం, వారి కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, సూచనల ఆధారంగా పలువురు విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ దేశ ప్రగతి కోసం ప్రసంగించిన పలువురు విద్యార్థులను అభినందించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ ను కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, వారి అధ్యాపక బృంధం శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా విద్యార్థుల ప్రసంగంఅభినంధనీయమన్నారు. దేశ ప్రగతిలో యువత ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. ఆర్థిక సామాజిక సాంకేతిక రంగాల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశం గొప్ప ప్రగతిని సాధించే దిశగా అడుగులు వేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మోడీ నాయకత్వంలో భారత దేశం ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందులో యువత ప్రధాన పాత్ర పోషించాలని వారి నైపుణ్యం తో దేశం గొప్ప ప్రగతిని సాధించాలన్నారు. ప్రధాన నరేంద్ర మోడీ వికసిత్ భారత 2047 లక్ష్యంగా ప్రధానంగా యువత నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళల అభివృద్ధిని ప్రోత్సహించడం, వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రైతుల ఆదాయం మెరుగు పరచడం పేదరికాన్ని నిర్మూలించడం, దేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించడం, ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడం, రోడ్లు,రైల్వే, డిజిటల్ నెట్ వర్క్ నిర్మాణం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి, అవినీతి రహిత పారదర్శక పాలన, సుపరిపాలన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. సంబంధిత అంశాల్లో ప్రధానంగా యువతకు, ప్రజలకు భాగస్వామ్యం కల్పించారని తెలిపారు. వికసిత భారత్ 2047 అనేది కేవలం ప్రభుత్వ భాధ్యతే కాదని ఇది ప్రతి పౌరుడి భాధ్యత అని పిలుపు నిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా భారత దేశ ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. భారతదేశంకు స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలు పూర్తయ్యే నాటికి దేశం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. నరేంద్ర మోడీ సంకల్పం, కేంద్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అది మనందరి భాధ్యత అన్నారు. వికసిత భారత్ మిషన్ లో యువత ముఖ్య పాత్ర పోషించి నరేంద్ర మోడీ సంకల్పం నెరవేర్చాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, జిల్లా యూత్ ఆఫీసర్ వెంకట్ రాంబాబు, కళాశాల వివిధ విభాగాల ప్రొఫేసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పసునూరు మోడల్ స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**మహానుభావ శాస్త్రవేత్త సివి రామన్ ఆవిష్కరించిన రామన్ ప్రభావానికి నివాళి**

**రామన్ ప్రభావం ఆవిష్కరణకు 1930లో నోబెల్ బహుమతి దేశానికి గర్వకారణం**

**ఆరోగ్యం వ్యవసాయం అంతరిక్షం సమాచార సాంకేతిక రంగాల్లో భారత ప్రగతి ప్రస్తావన**

**సైన్స్ ప్రదర్శనలు సదస్సులు ఉపన్యాసాలు వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహణ**

**విద్యార్థుల శాస్త్రీయ నమూనాలు విశేష ఆకర్షణ**

**ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు**



**నాగారం అక్షిత న్యూస్ :** మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు, విజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు పాఠశాల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న దేశవ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపకుంటారని తెలిపారు. 1928లో ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త సివి రామన్ "రామన్ ప్రభావం"అనే విశిష్ట శాస్త్రీయ ఆవిష్కరణను కనుగొన్న సందర్భంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఆ గొప్ప ఆవిష్కరణకు గాను ఆయనకు 1930లో భౌతిక శాస్త్ర విభాగంలో నోబెల్ బహుమతి లభించడం భారతదేశానికి గర్వకారణమని అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశం విద్యార్థుల్లో పరిశోధన మనోభావం, ప్రశ్నించే తత్వం మరియు సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడం లేదని అన్నారు. ప్రస్తుత కాలంలో శాస్త్ర సాంకేతిక రంగం దేశ అభివృద్ధికి మూల స్తంభంగా మారిందని, ఆరోగ్యం, వ్యవసాయం, అంతరిక్ష పరిశోధనలు, సమాచార సాంకేతిక వంటి అనేక రంగాల్లో భారత్ విశేష పురోగతి సాధించింది అని తెలిపారు. యువత శాస్త్రవేత్తల స్ఫూర్తితో ముందుకు సాగి కొత్త ఆవిష్కరణలకు పునాది చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సైన్స్ ప్రదర్శనలు, సదస్సులు, ఉపన్యాసాలు, వ్యాసరచన మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తమ ప్రతిభను చాటుకు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పోటీల్లో విజయాలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు బాలరాజు, కృష్ణ, విజయలక్ష్మి, సుమారాణి, లింగయ్య లతో ఉపాధ్యాయులు లింగరాజు, రవి, సోమ సుందర్, హసీనా, నాగరాజు, వీరన్న, అశోక్, పిడి మహేష్, కలింగయ్య, మహేష్, నరేష్, వెంకన్న, శ్రావణ్, వెంకటరమణ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ముచ్కూర్‌లో 200 ఏళ్ల నాటి పురాతన వరాహ స్వామి విగ్రహం లభ్యం



**భీంగల్, అక్షిత న్యూస్ :** నిజామాబాద్ జిల్లా భీమ్ గల్ మండలం ముచ్కూర్ గ్రామం లో సుమారు 200 ఏళ్ల చరిత్ర కలిగిన నరసింహస్వామి గుహ ఉంది దానిలో అభివృద్ధి పనులు చేస్తుండగా పురాతన వరాహ స్వామి విగ్రహం ప్రత్యక్షమైంది. ఈ అద్భుత విగ్రహాన్ని చూసిన భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. స్వామివారి దర్శనం ముచ్కూర్ గ్రామానికి కొత్త కళను, ఆధ్యాత్మిక వైభవాన్ని తెచ్చిందంటున్నారు. విగ్రహాన్ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ రాష్ట్ర నాయకురాలు కవిత రెడ్డి



**నడిగూడెం, అక్షిత న్యూస్:** నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు కోటయ్య మెమోరియల్ ఫంక్షన్ హాల్‌లో మాజీ బిజెపి మండల అధ్యక్షులు దున్న సతీష్ వివాహ మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి బిజెపి రాష్ట్ర నాయకురాలు బండారు కవిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండలం బిజెపి మండల అధ్యక్షులు బండారు వీరబాబు తో పాటు వివిధ హోదాల్లో ఉన్న బిజెపి నాయకులు, బూత్ అధ్యక్షులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిట్స్ ఈఈఈ విద్యార్థుల క్షేత్ర స్థాయి పర్యటన





**కోదాడ అక్షిత ప్రతినిధి:** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా శనివారం నాడు బీటెక్ ఈఈఈ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సీలేరు పవర్ ప్లాంట్ ని సందర్శించడం జరిగింది.

ఈ క్షేత్రస్థాయి పర్యటనలో సీలేరు విద్యుత్ సంస్థ సీనియర్ అసిస్టెంట్ ఇంజనీర్స్ జాఫర్, రాజేష్ ఫోర్మెన్ రాము విద్యార్థినులకు విద్యుత్ ఉత్పత్తి ప్రాధాన్యత గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు.

ఈ విజిట్ లో కళాశాల అద్యాపకులు రామకృష్ణ,నాగన్న మౌనిక, విద్యార్థులు పాల్గొన్న రు .ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు,విభాగాధిపతి డాక్టర్ శివాజీ పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక


## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### తహసీల్దార్ వి. రాజ్‌కుమార్

### నెక్కొండ బాలికల గురుకులంలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం





**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని నెక్కొండ మండల తహసీల్దార్ వి. రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలికల విద్యాలయం మరియు కళాశాలలో నిర్వహించిన జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ 'రామన్ ఫలితాన్ని' ఆవిష్కరించిన రోజును పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందిస్తూ, వారు స్వయంగా రూపొందించిన వివిధ రకాల శాస్త్రీయ నమూనాలను ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థినుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, వారి అన్వేషణా నైపుణ్యాలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో విజ్ఞాన శాస్త్రం కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు చిన్నతనం నుండే తార్కిక ఆలోచనా విధానంతో నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని సూచించారు.

పాఠశాల ప్రధానాచార్యులు జి. శ్రీదేవి మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఆసక్తిని పెంచేందుకే ఇటువంటి ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రెడీమేడ్ బిజినెస్‌తో దర్జీల వృత్తికి నష్టం

### ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా శనివారం మహాత్మ జ్యోతిబాపూలే మైదానంలో కరీంనగర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లాశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి దుగ్గలి శ్రీధర్ ల ఆధ్వర్యంలో మేరు కులస్తుచే కేక్ కట్ చేయించి. శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న మేరు కులస్తులు బీసీ కరీంనగర్ యువజన జిల్లా అధ్యక్షులు మంతెన కిరణ్ మాట్లాడుతూ చేతివృత్తి మీద ఆధారపడిన మేరు కులస్తులకు రెడీమేడ్ వస్త్ర వ్యాపారం చెంపపెట్టుగా మారిందన్నారు. వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న నిరుపేద కులస్తులని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని, డబుల్ బెడ్ రూములు అందజేయాలని కోరారు. ముఖ్యంగా కుట్టు పని మీద ఆధారపడి జీవిస్తున్న మహిళలకు కుట్టుమిషన్లు ఉచితంగా పంపిణీ చేయాలని, టైలర్ షాపులకు ఉచిత కరెంటు వసతి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేరు కులస్తులు మాడిశెట్టి శ్రీనివాస్, అనిల్, కిషోర్, గోపి, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల పాదయాత్ర చారిత్రాత్మకం



### మహబూబ్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంతరెడ్డి

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** అడ్వకేట్ల రక్షణ చట్టం కోసం మహబూబ్ నగర్ జిల్లా న్యాయవాదులు చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర విజయవంతం కావడం సంతోషమే మహబూబ్నగర్ బార అసోసియేషన్ అధ్యక్షుడు అనంతరెడ్డి అన్నారు శనివారం భారత అసోసియేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాదయాత్ర – భూత్పూర్ వద్ద ఆగి మళ్ళీ మొదలైన తీరు: పాదయాత్ర అలంపూర్ (జోగులాంబ గద్వాల జిల్లా) నుండి ప్రారంభమైంది. యాత్ర సాగుతున్న క్రమంలో భూత్పూర్ చేరుకోగానే, జిల్లా ఎమ్మెల్యేలు మమ్మల్ని కలిసి, మా సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారనీ వారి మాటను గౌరవించి, ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వస్తుందనే నమ్మకంతో మేము భూత్పూర్ వద్ద మా యాత్రను తాత్కాలికంగా విరమించామనీ తెలిపారు.

అయితే, దురదృష్టవశాత్తూ ఆ హామీలు క్షేత్రస్థాయిలో నెరవేరలేదు. ఇచ్చిన మాట ప్రకారం అడుగులు పడకేపోవడంతో, న్యాయవాదుల ఆత్మగౌరవం కోసం మేము వెనకడుగు వేయకూడదని నిర్ణయించుకున్నామనీ ఎక్కడైతే యాత్ర ఆగిపోయిందో, అదే భూత్పూర్ నుంచే తిరిగి మా పాదయాత్రను పునఃప్రారంభించి హైదరాబాద్ సచివాలయం వరకు సుమారు 250 కిలోమీటర్ల మేర కాలినడకన చేరుకున్నామనీ

మా సంకల్పాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మమ్మల్ని ప్రత్యేకంగా కలవడం జరిగింది. అడ్వకేట్ల రక్షణ కోసం 'స్పెషల్ యాక్ట్' తీసుకువస్తామని, రాబోయే అసెంబ్లీ సెషన్స్‌నే ఈ బిల్లును ప్రవేశపెడతామని వారు మాకు హామీ ఇచ్చారనీ. న్యాయవాదులపై దాడులకు పాల్పడే వారికి కఠిన శిక్షలు పడేలా చట్టాలు తీసుకువస్తామని వారు స్పష్టం చేశారు." ప్రజాస్వామ్యంలో జ్యుడీషియరీకి ఉన్న ప్రత్యేక స్థానాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది. న్యాయవాదులకు భద్రత ఉన్నప్పుడే సామాన్యుడికి న్యాయం అందుతుందనీ. ఈ క్రమంలో మేము పడిన శ్రమకు, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీతో ఒక గుర్తింపు లభించింది. ఇది కేవలం మహబూబ్ నగర్ అడ్వకేట్ల విజయం మాత్రమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులందరి విజయం.అని తెలిపారు. మీడియా సమావేశంలో చంద్రమౌళి, గడ్డం గోపాల్, కొప్పుల శ్రీనివాస్, శివానంద వినోద్ కుమార్, వెంకట్రావు, మురళీకృష్ణ రావు, కాజా పాల్గొన్నారు

# పకడ్బందీగా పది పరీక్షలు

### అక్రమాలకు తావివ్వొద్దు

### విద్యార్థులకు ఇబ్బందులుండొద్దు

### ఇంచార్జి కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్ నగర్, అక్షిత బ్యూరో :** మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు (సి.ఎస్), డిపార్ట్మెంటల్ అధికారులు (డిఓ)లకు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జీ కలెక్టర్ మధుసూదన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్.ఎస్.సి పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. పరీక్షలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా, పారదర్శకంగా నిర్వహించే బాధ్యత సి.ఎస్., డి.ఓలపై ఉందన్నారు. అందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేసి, 10 వ తరగతి పరీక్షలను సజావుగా పూర్తి చేసి రాష్ట్రంలోనే మహబూబ్‌నగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాలకు చెందిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ



అధికారి పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకునిర్వహించబడతాయని తెలిపారు.పరీక్షా కేంద్రంలో విద్యార్థులను హాల్ టికెట్ , అవసరమైన స్టేషనరీతో మాత్రమే అనుమతించాలని, పూర్తిస్థాయి తనిఖీ అనంతరం కేంద్రంలోకి ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలవరకు ఆలస్యంగా వచ్చినా లోనికి అనుమతించవొచ్చని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలను పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు సీసీటీవీ నిఘాలోనే తెరవాలని సూచించారు.

ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల ఏర్పాటు, ఏ.ఎన్.యంల చేత మెడికల్ డెస్క్ ఏర్పాటు చేయాలని, తరగతి గదుల్లో సరిపడా టేబుళ్లు, కుర్చీలు, తగిన వెలుతురు , గాలి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పరీక్షలను పారదర్శకంగా, ఎటువంటి సంఘటనలకు తావు ఇవ్వకుండా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద భారత న్యాయ సంహిత సెక్షన్ 163, సీఆర్‌పీసీ సెక్షన్ 144 అమలు చేయబడుతుందని స్పష్టం చేశారు. సెల్‌ఫోన్లు కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కానీ పరీక్షా కేంద్రాల్లో అనుమతించబడవని తెలిపారు. ప్రతి కేంద్రంలో క్లాక్ రూమ్ ఏర్పాటు చేసి, విద్యార్థులు, సిబ్బంది తమ వెంట తీసుకువచ్చే బ్యాగులు, పుస్తకాలు, సెల్‌ఫోన్లను ఎటువంటి రుసుము లేకుండా భద్రపరచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షల కాలంలో పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖల సమన్వయంతో నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మకంగా గుర్తించిన కేంద్రాలను ఈ బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కమలాకర్, సి.యం.ఓ సుధాకర్ రెడ్డి, ఎ.యం.ఓ డి. శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో దేశానికి ప్రమాదం

**ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే బాధ్యత కమ్యూనిస్టులదే**

**ఖమ్మం బోసు బొమ్మ సెంటర్లో యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ. బహిరంగ సభలో సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** మోడీ పాలనలో దేశానికి ప్రమాదం ఏర్పడిందని సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ప్రజాస్వామ్యం లౌకికవాదం ప్రమాదంలో పడ్డాయన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి ప్రమాదం ఏర్పడింది అని తెలిపారు. మహిళలు దళితులు మైనార్టీల పరిస్థితి ప్రమాదకర స్థితికి చేరిందన్నారు. దేశం ఇన్ని ప్రమాదాల మధ్య నలుగుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టులు ప్రజల మధ్యన పనిచేస్తూ ప్రజలను మేల్కొల్పాలని పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని పని చేసే వారే నిజమైన కమ్యూనిస్టులని పేర్కొన్నారు. అటువంటి వారిలో ఒకరు యర్రా శ్రీకాంత్ అని చెప్పారు. శ్రీకాంత్ స్ఫూర్తితో ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించాలన్నారు. ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన స్థానిక బోసుబొమ్మ సెంటర్లో శనివారం ఏర్పాటు చేసిన యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ బహిరంగ సభకు రాఘవులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం దివాళా తీయిస్తోందని అన్నారు. రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి దిగుమతి సుంకం లేకుండా అమెరికా నుంచి వివిధ పంట ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రైవేటీకరణలో భాగంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని తెలిపారు. ఇటువంటి చర్యలను వ్యతిరేకించకపోతే భవిష్యత్తులో రీచార్జ్ చేయకపోతే కరెంటు కట్ అవుతుందని హెచ్చరించారు.

**ప్రజా జీవనంలో అన్ని పార్శ్వాలను కమ్యూనిస్టులు స్పృశించాలి**

కమ్యూనిస్టులపై నమ్మకం కుదరాలంటే ప్రజా జీవనంలోని అన్ని పార్శ్వాలను స్పృశించాలని రాఘవులు సూచించారు. అలా పని చేశారు కాబట్టే శ్రీకాంత్ ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా... మనకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. బూర్జువా పార్టీలు రకరకాల రూపాల్లో ప్రజలను ఆకర్షిస్తాయని, కులమత భావాలను రెచ్చగొట్టడమే కాకుండా అవసరమైతే మోడీ లాగా దౌర్జన్యాలకు దిగైనా ప్రజలను తమ మార్గంలోకి తెచ్చుకుంటాయని చెప్పారు. కమ్యూనిస్టులు ప్రజల్లో ఉండి ఇటువంటి వాటిని తిప్పి కొట్టాలని ప్రజా మార్గం పట్టాలని పిలుపునిచ్చారు. అలా పని చేశారు కాబట్టే శ్రీకాంత్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు.

**దేశానికి ట్రంప్ ప్రమాదం**

దేశానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో ప్రమాదం పొంచి ఉందని రాఘవులు హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి దిగుమతి సుంకం లేకుండా పంట ఉత్పత్తులను దేశంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కోడి కాళ్లు సోయాబీన్ మొక్కజొన్నలు పాల ఉత్పత్తులు మిర్చి పసుపు తదితర అమెరికా పంట ఉత్పత్తులను దేశం దిగుమతి చేసుకోవడం ద్వారా పౌల్ట్రీ డెయిరీ రంగాలు దివాళా తీస్తాయన్నారు. 38 శాతం గా ఉన్న పాడి రైతులతో పాటు కౌలు రైతులు తీవ్రంగా దెబ్బతింటారని హెచ్చరించారు.

**24న 'ఉపాధి' చట్టం రద్దుకు వ్యతిరేకంగా ర్యాలీ**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దును వ్యతిరేకిస్తూ మార్చి 24న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ బహిరంగ సభ, ర్యాలీ నిర్వహించనున్నట్లు రాఘవులు తెలిపారు. దేశంలో వైషమ్యాలు సృష్టించే కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాంటి పోరాటాలను నిర్మించారు కాబట్టే శ్రీకాంత్ చిరస్మరణీయునిగా నిలిచారని అన్నారు.

**సీపీఐ (ఎం) పోరాట ఫలితంగానే పేదలకు ఇండ్ల పట్టాలు**

సీపీఐ (ఎం) పోరాట ఫలితంగానే ఖమ్మంలోని 6,670 మంది పేదలకు ఇండ్ల పట్టాలు వచ్చాయని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఈ పోరాటంలో శ్రీకాంత్ కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. త్రీ టౌన్ పరిరక్షణ కమిటీకి నేతృత్వం వహించారని, ప్రజా ఉద్యమాల కోసం నిరంతరం తపించారని అన్నారు. భూదాన్ భూముల్లో పదేండ్లుగా పేదలు ఉంటుంటే ఏమి చేశారని? ఇప్పుడు ఇండ్లను కూల్చడం ఏంటి అని ప్రశ్నించారు. శ్రీకాంత్ వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీని కంటికి రెప్పలా కాపాడుకున్న నేత అని కొనియాడారు. బోసు బొమ్మ సెంటర్ భవిష్యత్తులో శ్రీకాంత్ సెంటర్ గానూ మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు బుగ్గవీటి సరళ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు యర్రా శ్రీనివాసరావు బండి పద్మ, మాదినేని రమేష్ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు పి. సోమయ్య ఎం.సుబ్బారావు చింతలచెరువు కోటేశ్వరరావు సత్తుపల్లి మధిర డివిజన్ కార్యదర్శులు శీలం సత్యనారాయణ రెడ్డి మదుపల్లి గోపాల్ రావు కార్పొరేటర్లు యర్రా గోపి యల్లంపల్లి వెంకట్రావు శ్రీకాంత్ సతీమణి యర్రా సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు అద్వితీయం

**రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు కిట్లు పంపిణీ**

**హమీద్ షేక్**





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రఖ్యాత చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు అద్వితీయమని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కొనియాడారు. పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేసేందుకు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ ముందుకొచ్చారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో హమీద్ షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో మానవతా దృక్పథంతో పలు ముస్లిం కుటుంబాలకు ప్రతి ఏడాది రంజాన్ కిట్లను అందజేసిన డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు స్ఫూర్తిదాయకమని హమీద్ షేక్ కొనియాడారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదరసోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొవాలని, ప్రతీ ఒక్కరిపై అల్లా అనుగ్రహం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసూద్, ముజీబ్ రెహ్మాన్, నజీర్, బాబా, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన అవసరం...

**సీనియర్ సివిల్ జడ్జి కె. యువరాజా**



**ఆసిఫాబాద్. అక్షిత బ్యూరో:** ప్రతి ఒక్కరికి చట్టాల పై అవగాహన అవసరమని ఆసిఫాబాద్ సీనియర్ సివిల్ జడ్జి కె. యువరాజా అన్నారు. శనివారం జిల్లా కేంద్ర సమీపం లోని మెడికల్ కాలేజీ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మెడికల కళాశాల విద్యార్థులకు వివిధ చట్టాల పై అవగాహన కల్పించారు. ఫోక్సో చట్టం పై పూర్తి స్థాయి అవగాహన కల్పించారు. రాజ్యాంగంలోని చట్టాలు, నూతనంగా తీసుకువచ్చిన బి ఎన్ ఎస్, బి ఎన్ ఎస్ ఎస్, బి ఎస్ ఏ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రియదర్శిని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి జిల్లంకేంద్రంలోని సబ్ జైలు ను సందర్శించి అక్కడ ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారువారికి ఉచిత న్యాయ సహాయం పై అవగాహన కల్పించారు. న్యాయ సేవా అధికార సంస్థ ను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల కేంద్రంలోని సరస్వతీ విద్యాలయం లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల పరిశోధనలను ప్రదర్శించారు. ఈ పరిశోధనలను ప్రాథమిక పాఠశాల ఆత్మకూర్ బ్రిలియంట్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తిలకించడం జరిగింది. ఈ ప్రదర్శనలను చూసి ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించడం జరిగింది. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో గొప్ప సైంటిస్టులుగా ఎదగలాని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే ఐలయ్య పేరెంట్స్ కమిటీ ప్రెసిడెంట్ బూడిద శేఖర్, ఉపాధ్యాయులు విష్ణు, యాసిన్, సుధాకర్, లలిత, లక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** పీఎం కిసాన్ పథకం కింద రైతు నమోదు (ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ ) చేయించుకోవడం తప్పనిసరని మిర్యాలగూడ వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ డి. సైదానాయక్ అన్నారు. ఇప్పటివరకు నమోదు చేయించుకోని రైతులు వెంటనే వారి పరిధిలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఇఓ) సంప్రదించి లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాలలో రైతు నమోదు చేయించు కోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. నమోదు చేయించుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో పొందగలుగుతారన్నారు.

## నెక్కొండ వారపు సంత వేలానికి ప్రకటన..

### మార్చి 7న బహిరంగ పాట

**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** నెక్కొండ మండల కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే వారపు సంత (అంగడి) నిర్వహణ హక్కుల కోసం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు స్థానిక సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సదానందం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ వేలం ప్రక్రియను వచ్చే నెల మార్చి 7వ తేదీన (శనివారం) పంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నారు.

ఈ వేలంలో భాగంగా మూడు రకాల పన్ను వసూలు హక్కులకు వేలం నిర్వహిస్తారు. గొర్రెలు, మేకల సంత పన్ను వసూలుకు రూ. 4.50 లక్షలు, అంగడి సుంకం (సంత పన్ను) వసూలు హక్కులకు రూ. 2 లక్షలు, మరియు దినసరి గంపల ద్వారా వచ్చే ఆదాయంపై పన్ను వసూలుకు రూ. ఒక లక్ష రూపాయలుగా కనీస పాట ధరను ఖరారు చేశారు.

వేలంలో పాల్గొనాలనుకునే వారు ముందుగా ఎంట్రీ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. మేకల సంతకు రూ. 6,000, అంగడి సుంకానికి రూ. 5,000, గంపల పన్నుకు రూ. 4,000 చొప్పున చెల్లించి పంచాయతీ నుండి రశీదు పొందాలి. అలాగే నిర్ణీత డిపాజిట్ మొత్తాన్ని డి.డి రూపంలో నెక్కొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి పేరిట తీసి, మార్చి 6వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కార్యాలయంలో అందజేయాలి. డిపాజిట్ మరియు ఎంట్రీ ఫీజు కట్టిన వారు మాత్రమే వేలంలో పాల్గొనడానికి అర్హులని సర్పంచ్, కార్యదర్శి స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని వారు కోరారు.

## సంఘమిత్రలో జాతీయ సైన్స్ దినోత్సవం

### సీ.వీ రామన్ స్ఫూర్తితో విజ్ఞానం పెంచుకుని భౌతిక శాస్త్రంలో రాణించాలి





**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా దేశాయిపేట సంఘమిత్ర హైస్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం. వేంకటేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డి. మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

భౌతిక శాస్త్ర వేత్త నోబెల్ అవార్డు గ్రహీత సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఎం. వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సర్ సివి రామన్ చేసిన రామన్ ఎఫెక్ట్ 1928 ఫిబ్రవరి 28 న కాంతి పరిక్షేపణ సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటి చెప్పాడనీ. దేశంలో సైంటిఫిక్ టెంపర్, రీసర్చ్, ఇన్నోవేషన్ ను ప్రోత్సహించడానికి ప్రతి ఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని. భౌతిక శాస్త్రంలో ఆయన చేసిన సేవలకు గాను సివి రామన్ 1930 లో నోబెల్ పురస్కారాన్ని అందుకున్నారన్నారు.

తన జీవితాంతం సైన్స్ కే అంకితం చేసిన గొప్ప మేధావనీ విద్యార్థినీ విద్యార్థులంతా సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని వినూత్న ఆలోచనలతో గొప్ప గొప్ప ఆవిష్కరణలు చేయాలని ప్రిన్సిపాల్ మహేందర్ పిలుపునిచ్చారు. తమ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిట్లను వాటి నమూనాలను పరిశీలించి విద్యార్థులచే వాటిని ప్రదర్శించారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులు ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహోన్నత దైవం సేవాలాల్

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

### షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

### వైభవంగా సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపన..


### పరిహార దేవతల విగ్రహాలు సైతం ప్రతిష్టాపన..

### గిరిజన సోదరులతో కలిసి నృత్యాలు చేసిన ఎమ్మెల్యే శంకర్

### షాద్ నగర్‌లో గిరిజన సోదరుల భారీ ర్యాలీ



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** తన సేవలతో.. తన అడుగులతో గిరిజన హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయిన అరుదైన దైవం,..ఆధ్యాత్మిక వైభవం సేవాలాల్ మహారాజ్ అని గిరిజన జీవితాలలో ఆయన వెలుగు నింపారని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" కొనియాడారు. శనివారం పట్టణంలోని టీచర్స్ కాలనీలో శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన, పరివార దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని గిరిజన సోదరులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూజా కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా



పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపనను పురస్కరించుకొని ఉదయం 8 గంటలకు ప్రాతః కాల పూజలు, మహాత్మా వనము, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, పూర్ణకుంభ నివేదన, వేద ఆశీర్వచనము తదితర కార్యక్రమాలు జరిగాయి. గిరిజన నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు. అదేవిధంగా ఎమ్మెల్యేతో పాటు భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు హాజరు కావడంతో, మరోవైపు భక్తుల సందడి కూడా కనిపించడంతో అత్యంత శోభాయమానంగా కార్యక్రమం జరిగింది.

**సేవాలాల్ సేవలు మరువలేని..**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

గిరిజన జాతిని రక్షించేందుకు, చైతన్యం తీసుకువచ్చేందుకు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి అనిర్వచనీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అందుకే ఆయన గిరిజనుల ఆరాధ్య దైవంగా కొలవబడుతున్నాడని ప్రశంసించారు. అలాంటి మహనీయుడు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా వెల్లడించారు. గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, వారికి సంబంధించిన ఏ కార్యక్రమాలైనా విజయవంతంగా పూర్తి కావడానికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గిరిజన సోదరులతో కలిసి ఆయన నృత్యం చేయడం విశేషం.

**సమాజ హితుడు సేవాలాల్**
**మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి**

తన బోధనల ద్వారా బంజారాలను సన్మార్గంలో నడిపించేందుకు విశేష కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కొనియాడారు.

ప్రజా శ్రేయస్సు కోసం అనేక ఉద్యమాలు చేశారని తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా ఉండాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా గిరిజనులు పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు స్థానిక చౌరస్తాలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆటపాటలతో గిరిజన ప్రత్యేక నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంగనూర్ బసవేశ్వర్, అందె మోహన్, గిరిజన నేత దాస్ రామ్ నాయక్, సిపిఎం నేత రాజు, సిపిఐ శీను నాయక్, మిట్టు నాయక్, ఏసీపి రాములు నాయక్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, గోపాల్ నాయక్, మంగు నాయక్, రమావత్ రాజు, ఈశ్వర్ నాయక్, శ్రీను నాయక్, రఘునాయక్, బుజ్జిబాబు నాయక్, పవన్ చౌహన్, బాబు నాయక్ బాలు నాయక్ నారాయణ కిషన్ నాయక్ ఎడి రాంసింగ్, జనసేన నాయకుడు రాజు నాయక్, కౌన్సిలర్ రాజు నాయక్, జివిఎస్ శీను నాయక్ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన స్వపరిపాలన దినోత్సవం

### ఒకరోజు పరిపాలన చేసిన విద్యార్థులు

### ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన హెచ్ఎం, ఉపాధ్యాయులు



**గరిడేపల్లి.అక్షిత ప్రతినిధి:** గరిడేపల్లి మండలంలోని అప్పన్నపేట మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు వేషాదరణ పాత్రతో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం శనివారం పలువురిని అలరించింది ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు పరిపాలనలో భాగంగా వారికి కేటాయించిన పదవుల్లో అద్భుతంగా కొనసాగారు ఉపాధ్యాయులు విద్యాబోధన గావించారు. పాఠశాల చైర్మన్ గా స ఒకరోజు పరిపాలనలో భాగంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు , ఉపాధ్యాయులు బి సైదిరెడ్డి అభినందనలు తెలిపి బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థులే పంతులైన వేళ

### ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**గుండ్లపల్లి, అక్షిత న్యూస్ :** గుండ్లపల్లి మండలం కామేపల్లి ఉన్నత పాఠశాలలో ఈరోజు వైభవంగా స్వపరిపాలన దినోత్సవం జరిగింది.విద్యార్థులే ఉపాధ్యాయులు గా మారి పాఠాలు బోధించి విజయవంతంగా తమ పాత్రను పోషించారు. అదేవిధంగా మధ్యాహ్నం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పగిడిపాటి నర్సింహ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సాహంగా స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించింది అన్నారు. ఉపాధ్యాయునికి బోధనలో ఎదురయ్యే అనుభవాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం వల్ల ఉపాధ్యాయుని బాధ్యతలు తెలుస్తాయని అన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాకేష్, మేఘనలకు బహుమతులు అందజేశారు. ఇంకా ఉపాధ్యాయులుగా శివాని, అమ్ములు, భాగ్యశ్రీ, మహా లక్ష్మి, అక్షిత, అనుశ్రీ , పిఈటిగా సుశాంత్, హెచ్ఎం గా హారిక, ఎంఈఓ గా అశ్విత,కలెక్టర్ గా శ్రీశైలం, డీఈఓగా నాగలక్ష్మి, ముఖ్యమంత్రిగా చిట్టి తమ పా విజయవంతంగా పోషించారు. సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీలో సంగీత, శివానీ లు బహుమతులు గెలుచుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, లక్ష్మయ్య, మోహన్ బాబు, వడ్డేపల్లి, కవిత, స్వప్న, శంకర్ పాల్గొన్నారు.